క్లుప్తంగా

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి


డ్రైయినేజీలో చెత్తను తొలగిస్తున్న మున్సిపల్ సిబ్బంది

హాలియా : మున్సిపాలిటీలోని ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని బీఆర్ఎస్ పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వర్ర వెంకట్‌రెడ్డి అన్నారు. సోమవారం హాలియా మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డు వీరయ్య నగర్‌లో మురికి కాలువలో పేరుకుపోయిన చెత్తచెదారాన్ని మున్సిపల్ సిబ్బందితో తొలగింపజేశారు. చెత్తచెదారాన్ని డ్రైయినేజీలో వేయకూడదని మున్సిపల్ చెత్తబండిలో వేయాలని ప్రజలకు సూచించారు.

అవార్డు సెలక్షన్ కమిటీ మెంబర్‌గా శ్రీనివాస్‌గౌడ్



దేవరకొండ : బహుజన సాహిత్య అకాడమీ నల్లగొండ జిల్లా అవార్డు సెలక్షన్ కమిటీ మెంబర్‌గా దేవరకొండ మండలం కొమ్మేపల్లి గ్రామానికి చెందిన చింతపల్లి శ్రీనివాస్‌గౌడ్ నియమించినట్లు ఆయన ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల సాహిత్యాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు జాతీయ సంస్థ అయిన బహుజన సాహిత్య అకాడమీ కృషి చేస్తుందన్నారు. తనను అవార్డు సెలక్షన్ కమిటీ మెంబర్‌గా నియమిస్తూ సంస్థ జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ ఇటీవల నియామక ఉత్తర్వులు అందజేసినట్లు ప్రకటనలో పేర్కొన్నారు.

ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శిగా వెంకటేష్



దేవరకొండ : బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శిగా దేవరకొండ పట్టణానికి చెందిన నేతాళ్ల వెంకటేశ్ యాదవ్ ఎన్నికయ్యారు. ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ ఈ మేరకు వెంకటేష్‌యాదవ్‌కు నియామక పత్రం అందజేసినట్లు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓబీసీ సమస్యల పరిష్కారానికి ముందుండి పోరాడుతానని పేర్కొన్నారు. తన ఎన్నికకు సహకరించిన నాయకులు, కార్యకర్తలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

తలంబ్రాల బుకింగ్ ప్రారంభం


రశీదులు అందజేస్తున్న డీఎం

మిర్యాలగూడ టౌన్ : భద్రాచలంలోని శ్రీసీతారాముల కల్యాణానికి వెళ్లని భక్తులకు ఆర్టీసీ కల్పిస్తున్న ఇంటి వద్దకే శ్రీరాములోరి తలంబ్రాల బుకింగ్‌ను సోమవారం డీఎం బొల్లెద్దు పాల్ ప్రారంభించారు. అనంతరం బుకింగ్ చేసుకున్న వారికి స్థానిక డీఎం చాంబర్స్‌లో రశీదులు అందజేసి మాట్లాడారు. స్థానిక ఆర్టీసీ బస్టాండ్‌లో ఏర్పాటు చేసిన లాజిస్టిక్ కేంద్రంలో రూ.151లు చెల్లించి బుక్ చేసుకోవాలన్నారు. ఒక్కరోజే 20మంది భక్తులు బుక్ చేసుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ సీఐ భారతీబాయి, ఏడీసీ నర్సింహ్మ, డివిజనల్ మార్కెటింగ్ ఎగ్జిక్యూటీవ్ పరంగి నాగేశ్వర్‌రావు, కండక్టర్ శ్రీనివాస్‌లతో పాటు ఆర్టీసీ సిబ్బంది తదితరులున్నారు.

రాజకీయ వైరుధ్యాలు తప్పవు


మాట్లాడుతున్న పెండ్యాల హనుమంతరావు

మిర్యాలగూడ : క్రోధినామ సంవత్సరంలో రాష్ట్రంలో రాజకీయ వైరుధ్యాలు తప్పవని శతాబ్ది పంచాంగకర్త, సిద్ధాంతుల సంఘం రాష్ట్ర కార్యదర్శి, నంది అవార్డు గ్రహీత పెండ్యాల హనుమంతరావు అన్నారు. సోమవారం పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ ఏడాది వర్షాభావ పరిస్థితుల వల్ల ప్రజలు, రైతులు ఇబ్బందులు పడే అవకాశం ఉంటుందన్నారు.అగ్ర రాజ్యంలో అధికార మార్పిడితోపాటు యుద్ధ భయాలు కమ్ముకుంటాయని తెలిపారు.

రాయితీని సద్వినియోగం చేసుకోవాలి

హాలియా : ఆస్తిపన్నుపై ఐదు శాతం రాయితీని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ మున్వర్ అలీ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. హాలియా మున్సిపాలిటీలో ఏడాదికి సంబంధించిన ఆస్తి పన్ను ముందస్తుగా చెల్లించి ఐదుశాతం రాయితీ పొందాలన్నారు. గతంలో బకాయిలు ఉన్న వారికి ఇది వర్తించదని, బకాయిలతో పాటు ఈ ఏడాది పన్ను కూడా చెల్లించిన వారు రాయితీ పొందవచ్చని తెలిపారు.

మట్టి కుండ.. సల్లగుండ


మిర్యాలగూడలో విక్రయానికి సిద్ధంగా ఉన్న మట్టికుండలు


పెద్దవూరలో విక్రయిస్తున్న మట్టికుండలు

- పేదోడి ఫ్రిజ్‌కు భలే డిమాండ్
- ఊపందుకున్న విక్రయాలు

మిర్యాలగూడ టౌన్, పెద్దవూర : ఎండకాలంలో మట్టికుండలో నీళ్లు తాగితే చలదానానికి చల్లదనం.. ఆరోగ్యానికి ఆరోగ్యం.. అందుకే ఇప్పటికీ ఎన్ని అధునాతన ఫ్రీజ్‌లు వచ్చినా కుండ డిమాండ్ మాత్రం తగ్గలేదు. అందుకే మార్కెట్‌లో కుండలు, రంజన్లు భలే గిరాకీ ఉంటున్నది. కాలనుగుణంగా టెక్నాలజీ పెరుగుతున్న నేపథ్యంలో డిమాండ్ కాస్త తగ్గినా.. ఎండకాలం వచ్చే సరికి మాత్రం మళీ ప్రాధాన్యత పెరుగుతున్నది. ఇళ్లతో పాటు చలివేంద్రాల్లో వినియోగం కోసం మట్టి కుండలు కొనుగోలు చేస్తున్నారు. నల్లాలతో ఉన్న మట్టి కుండలు, రంజన్లు ఎక్కువగా కొంటున్నారు.

కుండ సైజును బట్టి ధరలు

కుండను తయారు చేయడంతో పాటు అమ్మకాలు జరిగేంత వరకు చాల జాగ్రత్తగా నైపుణ్యంతో వ్యవహరించాలి. ప్రస్తుతం మిర్యాలగూడ, పెద్దవూర మార్కెట్‌లో కుండ సైజును బట్టి ధర ఉంది. 10 లీటర్లు కుండకు రూ.200, 20 లీటర్ల పట్టే కుండకు 300, 25లీటర్ల కుండకు 350 నుంచి రూ.400వరకు ఉంది. కొన్ని ప్రాంతాల్లో మాత్రమే కుండలు తయారు అవుతుండగా ఎక్కువ శాతం ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడ నుంచి దిగుమతి అవుతున్నాయి. ఆ కుండలను మార్కెట్‌లలో వారాంతపు సంతలోకి తీసుకొచ్చి విక్రయిస్తున్నారు. ఇళ్లల్లో ఫ్రిడ్జ్‌లు ఉన్న వారు కూడా కుండలను తప్పనిసరిగా కొనుగోలు చేస్తున్నారు. కరోనా సమయంలో ఫ్రీజ్‌లోని కుల్ వాటర్‌ను తాగేందుకు ఇష్టపడలేదు. ఎండ తీవ్రత దాహార్తి పెరుగుతుండటంతో మట్టికుండలో ప్రజలకు ప్రత్యామ్నాయంగా మారింది.

సహజ సిద్ధ నీటితోనే ఆరోగ్యం



నా చిన్నప్పటి నుంచి మట్టి కుండ నీటినే తాగుతున్నా. ఇంట్లో ఫ్రిజ్ ఉన్నా ఆ నీటిని తాగను. మట్టికుండకు ఉండే సూక్ష్మ రంధ్రాల వలన వేడి గాలికి ఆ నీటికి సహజ సిద్ధంగా చల్లదనం వస్తుంది. కుండలోని నీటిని తాగడం మట్టిలోని మినరల్స్ కరిగి శరీరంలోకి వెళ్లి ఆరోగ్యం మెరుగుపడుతుందని వైద్యులు తెలిపారు.

-కూన్‌రెడ్డి విజయారెడ్డి, టీచర్, పెద్దవూర

ఇప్పుడిప్పుడే గిరాకీ వస్తుంది



ఎండల తీవ్రత ఎక్కువగా కావడంతో ఇప్పుడిప్పుడే గిరాకీ పెరుగింది. కుండలకు దాని సైజును బట్టి ధర ఉంటుంది. ప్రస్తుతం 200 నుంచి 350 రూపాయల వరకు ఉంటుంది. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఉండి కుండలు అమ్ముకొని ఇంటికి వెళ్తాం. కుండల ట్రాన్స్‌పోర్టు చార్జీ మరింత పెరిగిపోవడంతో అందుకు తగిన విధంగా అమ్ముతుంటాం.

- వెంకటయ్య,
కుండల వ్యాపారి, మిర్యాలగూడ

క్రీడా నైపుణ్యాలు పెంపొందించుకోవాలి


టోర్నమెంట్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

కొండమల్లేపల్లి : యువత తమలోని క్రీడా నైపుణ్యాలను పెంపొందించుకోవాలని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని తెలంగాణ క్రీడా ప్రాంగణంలో రంజాన్ పండుగను పురస్కరించుకొని మైనార్టీ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి వాలీబాల్ టోర్నమెంట్‌ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడాకారులను ప్రోత్సహిస్తుందన్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంత క్రీడాకారులు క్రీడల టోర్నమెంట్‌ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం మైనార్టీ అసోసియేషన్ సభ్యులు ఎమ్మెల్యేను సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఉట్కూరి వేమన్‌రెడ్డి, ఎంపీపీ దూదిపాల రేఖారెడ్డి, పీఏసీఎస్ సభ్యుడు వేణుధర్‌రెడ్డి, ఎంఏ.సిరాజ్ ఖాన్, శ్రీనివాస్‌గౌడ్, రమావత్‌రవినాయక్, గంధం సురేష్, ఏకుల సురేష్, కైసర్‌ఖాన్, మాడ్గుల యాదగిరి, మంగ్యానాయక్, ఎంపీటీసీ రమావత్ జగన్ నాయక్, ఆర్గనైజర్స్ జానీ, హబీబ్ పాల్గొన్నారు.

ఇరిగేషన్ ప్రాజెక్టుల పనులు పూర్తిచేయాలి


మహాసభలో మాట్లాడుతున్న నర్సింహారెడ్డి

దేవరకొండ : దేవరకొండ, మునుగోడు నియోజకవర్గ ప్రజల చిరకాల స్వప్నం ఎస్ఎల్‌బీసీ, డిండి లిఫ్ట్ ఇరిగేషన్ పనులు రాష్ట్ర ప్రభుత్వం పూర్తిచేయాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పల్లా నర్సింహారెడ్డి అన్నారు. సోమవారం దేవరకొండ మండల రైతుసంఘం నాలుగో మహాసభ మండల పరిధిలోని తూర్పుపల్లి గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని ప్రాజెక్టులను పూర్తిచేయకుండా కేవలం కమీషన్ల కోసం కాళేశ్వరం ప్రాజెక్టు మీద దృష్టి సారించిందని ఆయన ఆరోపించారు. గత కేసీఆర్ ప్రభుత్వం ఏనాడు జిల్లాలోని ప్రాజెక్టులను పట్టించుకున్న పాపాన పోలేదని ఆయన విమర్శించారు. వీలైనంత త్వరగా కాంగ్రెస్ ప్రభుత్వం పెండింగ్ ప్రాజెక్టు పనులను పూర్తి చేసి నియోజకవర్గ ప్రజలకు సాగు,తాగు నీరు అందించాలని ఆయన కోరారు. అనంతరం మునుగోడు మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరిరావు మాట్లాడుతూ రైతుల్లో మొదలైన అపోహలను తేటతెల్లం చేస్తూ రైతు బంధు నిధులను రైతుల ఖాతాల్లో జమచేయాలని కోరారు. రైతు భరోసాకు సంబంధించి విధివిధానాలను కాంగ్రెస్ ప్రభుత్వం స్పష్టం చేయాలన్నారు. గంగిడి రాంరెడ్డి అధ్యక్షతన జరిగిన మహాసభలో పల్లె నర్సింహ్మ, ఎండీ.మైనొద్దీన్, దేవ సుదర్శన్ రెడ్డి, పార్లపల్లి కేశవరెడ్డి, నూనె రామస్వామి, జగన్ మోహనరావు పాల్గొన్నారు.

ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలి


మాట్లాడుతున్న మున్సిపల్ కమిషనర్ ఎండీ యూసుఫ్

మిర్యాలగూడ టౌన్ : మున్సిపాలిటీలో 300 చదరపు గజాలకు పైబడి ఇళ్లు కలిగిన వారు తప్పనిసరిగా ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసుకోవాలని, ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసుకోకుంటే మున్సిపల్ కొత్త చట్టం ప్రకారం ఇంటి యాజమానికి రూ.10 వేలు నుంచి రూ.20వేల వరకు జరిమానా విధించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ మహ్మద్ యూసుఫ్ అన్నారు. సోమవారం స్థానిక చాంబర్స్‌లో మున్సిపల్ రెవెన్యూ సిబ్బంది, లైసెన్స్ ఇంజనీర్లు, టౌన్ ప్లానింగ్, మున్సిపల్ సిబ్బందితో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. లైసెన్స్ కలిగిన ఇంజనీర్లు తప్పని సరిగా 300 చదరపు గజాల ఇంటి ప్లాన్ గీసినప్పుడు ఇంకుడు గుంతలను కూడా తీసుకునే విధంగా చూడాలని, అదే విధంగా ఆపార్ట్‌మెంట్లు, బిల్డింగ్‌లు, సినిమా హాళ్లు, ఫంక్షన్ హాళ్లల్లో ఇంకుడు గుంతలను తప్పని సరిగా ఉండాలన్నారు. ఇంకుడు గుంతలు లేని 30 బిల్డింగ్ యాజమానులకు ఇప్పటికే నోటీసులను జారీ చేసినట్లు తెలిపారు. ప్రభుత్వం మున్సిపాలిటీలకు ఆదాయం పెంచుకోవడంతో పాటు చెల్లింపుదారులను ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం 5శాతం రాయితీని కల్పించిందన్నారు. ముందస్తుగా చెల్లించిన వారికి మాత్రమే ఈ రాయితీ వర్తిస్తుందన్నారు. ప్రభుత్వం కల్పించిన రాయితీ విషయంపై ఇప్పటికే అన్ని ప్రాంతాల్లో అవగాహన పోస్టర్‌ను ఆవిష్కరించారు. భుత్వం కల్పించిన రాయితీ ఈ నెల 30వ తేదీ వరకు మాత్రమే అవకాశాన్ని కల్పించినందున బకాయిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అదే విధంగా ఎండ తీవ్రత అధికం అవుతున్నందున జీవరాశులకు దాహార్తీని తీర్చేందుకు నీటి తోట్లను పట్టణంలో పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేయాలని శానిటేషన్ అధికారి వెంకటరమణను ఆదేశించారు. ఈ సమావేశంలో టౌన్ ప్లానింగ్ సూపర్‌వైజర్ అక్బర్, ఆర్‌ఓ కళ్యాణి, టౌన్ ప్లానింగ్ సిబ్బంది మౌలానా, సైదులు తదితరులు పాల్గొన్నారు.

హెల్ప్‌లైన్‌ను సంప్రదించాలి

మిర్యాలగూడ టౌన్ : మున్సిపాలిటీలో మంచినీటి సమస్య ఉంటే వెంటనే హెల్ప్‌లైన్ ను సంప్రదించాలని మున్సిపల్ కమిషనర్ మహ్మద్ యూసుఫ్ అన్నారు. సోమవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో హెల్ప్‌లైన్‌ను ప్రారంభించి మాట్లాడారు. మున్సిపాలిటీలో వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని మంచినీటి సరఫరా కోసం మున్సిపాలిటీలో ప్రత్యేకంగా హెల్ప్‌లైన్‌ను ప్రారంభించినట్లు తెలిపారు. ప్రస్తుతం అన్ని ప్రాంతాల్లో నీటి సరఫరా సక్రమంగా జరుగుతుందని, ఏమైనా సమస్యలు ఉంటే సెల్ నంబరు- 9010164671కు ఫోన్ చేయాలని కోరారు. ప్రజలు నీటిని వృథా చేయకుండా వినియోగించుకోవాలన్నారు. కొంత మంది తమ ఇళ్లలో ఉన్న నీటి సంపులకు నిండిన తరువాత కట్టేస్తే వృథా కాకుండా చివరి ప్రాంతాలకు నీరు అందుతుందన్నారు. తాగునీటి సమస్య ఎక్కడ కూడా రాకుండా ఉండేందుకు యుద్ద ప్రాతిపాదికన చర్యలు తీసుంటున్నామన్నారు.

చదువుతోనే సమాజంలో గుర్తింపు


స్టడీ చైర్లు పంపిణీ చేస్తున్న విద్యాసాగర్

త్రిపురారం : చదువులతోనే సమాజంలో ఉన్నతమైన గుర్తింపు దక్కుతుందని విద్యాచారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ విద్యాసాగర్ అన్నారు. సోమవారం మండలంలోని చెన్నాయిపాలెం జెడ్పీహెచ్ఎస్‌లో విద్యాచారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు స్టడీ చైర్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్రమ శిక్షణ పట్టుదలతో చదువుకొని తల్లిదండ్రులకు పేరు ప్రతిష్ఠలు తీసుకురావాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు రమేష్, ప్రధానోపాధ్యాయులు సైదిరెడ్డి, ఉపాధ్యాయులు గోపి, సత్యనారాయణ, సైదయ్య, అంజమ్మ, సైదులు, మంక్ష, న ర్సింహ స్వామి, మాలోత్ దశరథ నాయక్, శ్రీదేవి, శ్రీనివాస్, దుర్గా మల్లేశ్వరి, తిరుపతమ్మ తధితరులు పాల్గొన్నారు.

అన్ని మతాల వారు స్నేహభావంతో మెలగాలి


మాడుగులపల్లి : ఇఫ్తార్ విందులో పాల్గొన్న ముస్లింలు, నాయకులు


నాగార్జునసాగర్ : ఆస్పత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేస్తున్న ముస్లింలు

మాడుగులపల్లి : అన్ని మతాల వారు స్నేహభావంతో మెలగాలని కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు గడ్డం వేణుగోపాల్‌రెడ్డి అన్నారు. మండలంలోని తోపుచర్ల గ్రామంలో సోమవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ముస్లింలకు ఏర్పాటు చేసి ఇఫ్తార్ విందులో ఆయన పాల్గొన్నారు. ఇఫ్తార్ విందు మతసామరస్యానికి ప్రతీక అని పేర్కొన్నారు. సర్వమతాల సారం ఒక్కటేనని, హిందూ ముస్లింలు సోదరాభావంతో మెలగాలన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ పుల్లెంల సైదులు, కో ఆప్షన్ సభ్యుడు మౌలాన, తాజామాజీ సర్పంచ్ యాదయ్య, మాజీ సర్పంచ్ చంద్రోశేఖర్‌రెడ్డి, పురుషోత్తమ్ రెడ్డి, ఎరుకల వెంకన్న, టీడీపీ నాయకుడు రసూల్ తదితరులు పాల్గొన్నారు.

ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ

నాగార్జునసాగర్ : రంజాన్ మాస ఉపవాసల సందర్భంగా కుల, మతాలకతీతంగా నందికొండలోని ప్రభుత్వ కమలానెహ్రూ ఆస్పత్రిలోని రోగులకు సోమవారం పండ్లు, బ్రెడ్‌ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మతపెద్ద హాఫీజ్ అబ్దుల్ వాహెద్, డాక్టర్ చక్రవర్తి, స్థానిక మసీద్ కమిటీ సభ్యులు సుభాని, షబ్బీర్, ముజ్జా, నసీర్, ఖాజా, షరీఫ్, జమీర్, ఆదిల్, సయ్యద్ నసీరుద్దీన్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఇన్‌చార్జ్‌గా హరిప్రసాద్



మిర్యాలగూడ : పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా పట్టణానికి చెందిన ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు హరిప్రసాద్ సోమవారం ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నల్లగొండ నియోజకవర్గంలో నాయకులు, కార్యకర్తలు సమష్టిగా కృషి చేసి పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి రఘువీర్‌రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు. తన నియామకానికి కృషి చేసిన కాంగ్రెస్ నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

కేటీపీఎస్‌ను సందర్శించిన 'మినా' విద్యార్థినులు


కొత్తగూడెం థర్మల్ విద్యుత్ ఉత్పాదక కేంద్రం వద్ద మినా కళాశాల విద్యార్థినులు

మిర్యాలగూడ : పట్టణంలోని మినా మహిళా ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్ విభాగం విద్యార్థినులు సోమవారం కొత్తగూడెం థర్మల్ విద్యుత్ ఉత్పాదక కేంద్రం(కేటీపీఎస్)ను సందర్శించినట్లు కళాశాల డైరెక్టర్ షహలాబుతుల్ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యుత్ ఉత్పత్తి ఏ విధంగా చేస్తారో అక్కడి నిపుణుల ద్వారా అడిగి తెలుసుకున్నట్లు తెలిపారు. టీఎస్ జెన్‌కో సారథ్యంలో పనిచేస్తున్న ఈ ఉత్పాదక కేంద్రం నిర్మాణం, వివిధ యంత్రాల పనితీరు, విద్యుత్ ఉత్పత్తి, స్టోరేజీ డివైసెస్, ఆర్మీచర్, పులింగ్ వంటి అంశాలపై విద్యార్థులకు తగిన జ్ఞానాన్ని అందించారన్నారు. ఇలాంటి సాంకేతిక పర్యటనల వల్ల విద్యార్థినులు క్షేత్రస్థాయిలో పరిజ్ఞానాన్ని పెంపొందించుకోని ఉన్నత విద్యా విధానాలకు దోహదపడే విధంగా తమను తీర్చిదిద్దుకోవచ్చన్నారు. ఈ సాంకేతిక పర్యటనలో బ్రాంచ్ విభాగాధిపతి పూజ, టాస్క్ కోఆర్డినేటర్ ఫయాజ్, సురేష్, వెంకటరమణ, భాస్కర్, శాంతి తదితరులు ఉన్నారు.

ఆర్థిక సాయం అందజేత


మృతుడి కుటుంబ సభ్యులకు నగదు అందజేస్తున్న ఫర్టిలైజర్ అసోసియేషన్ సభ్యులు

మాడుగులపల్లి : మండలంలోని ఇందుగుల గ్రామానికి చెందిన ఫర్టిలైజర్ డీలర్ తోట శ్రీను అనారోగ్యంతో ఇటీవల మృతి చెందాడు. మృతుడి కుటుంబాన్ని సోమవారం మండల ఫర్టిలైజర్ అసోసియేషన్ సభ్యులు పరామర్శించి రూ.40 వేల ఆర్థిక సాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఏట సైదానాయక్, అసోసియేషన్ అధ్యక్షుడు మీలా రాంబాబు, కార్యదర్శి కట్టా సిద్దార్థరెడ్డి, గౌరవాధ్యక్షుడు నాతాల రాంరెడ్డి, ఫర్టిలైజర్ డీలర్లు భాస్కర్‌రెడ్డి, శ్రీనివాస్, నాగేశ్వర్‌రావు, సైదిరెడ్డి, గురువయ్య, దయాకర్‌రెడ్డి, రాములు తదితరులు పాల్గొన్నారు.

స్వీపర్ మట్టమ్మ మృతి బాధాకరం


నివాళులర్పిస్తున్న ఎస్ఐ గోపాలర్‌రావు, సిబ్బంది

నిడమనూరు: నిడమనూరు పోలీస్ స్టేషన్‌లో స్వీపర్‌గా పనిచేస్తున్న వెంపటి మట్టమ్మ మృతి బాధాకరమని ఎస్ఐ గోపాల్‌రావు అన్నారు. సోమవారం ఎస్ఐ పోలీస్ సిబ్బంది ఆమె మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. మట్టమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి 30వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఎస్ఐ గోపాలరావుతో పాటు ఏఎస్ఐ జోజి, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

ఉపాధి హామీ పనుల పరిశీలన


గోనియాతండాలో పనులను పరిశీలిస్తున్న ఏపీఓ సూర్యానాయక్

అడవిదేవులపల్లి : మండలంలోని గోనియాతండా, చాంప్లాతండా గ్రామాల్లో మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పనులను సోమవారం అడిషనల్ పీఓఓ ఎల్, సూర్యానాయక్ పరిశీలించారు. అనంతరం ఉపాధి హామీ కూలీల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అడవిదేవులపల్లి మండలంలో 2100 మంది ఉపాధి హామీ కూలీలు పని చేస్తున్నారరు. ప్రతి రోజు ఒక్కొక్క కూలీకి 300 రూపాయలు వచ్చే విధంగా ప్రతి జాబ్‌కార్డు ఉన్న కుటుంబంకు 30 వేలు లబ్ధిపొందే అవకాశం ఉందన్నారు. అలాగే బంగారుకుంట తండాలో ఉపాధి హామీ పథకం కింద సోమవారం చేపడుతున్న చెరువు పూడిక తీత పనుల్లో భాగంగా కుర్ర వాలి భర్త వెంకటేశ్వర్లును ప్రమాదవశాత్తు ట్రాక్టర్ ఢీకోట్టింది. వెంటనే అతడికి వైద్య పరీక్షల నిమిత్తం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. ఈ విషయం తెలుసుకున్న ఏపీఓ సూరానాయక్‌ను ఆయనను పరార్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం డాక్టర్ సూచనల మేరకు మెరుగైన చికిత్స కోసం మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రికి తరలించారు.

బాల్య వివాహాలతో బాలికల్లో రక్తహీనత

నిడమనూరు : చిన్నతనంలో వివాహాలు చేయడం వల్ల బాలికల్లో రక్తహీతన ఏర్పడుతుందని సీడీపీఓ గంధం పద్మావతి అన్నారు. నిడమనూరు కేజీబీవీలో సోమవారం బేటీ బచావో- బేటీ పడావో కార్యక్రమం నిర్వహించారు. చదువు కూడా నష్టపోతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు ఝాన్సీ, బాలికలు పాల్గొన్నారు.


అవగాహన కల్పిస్తున్న సీడీపీఓ గంధం పద్మావతి

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక


విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేస్తున్న ప్రిన్సిపాల్

దేవరకొండ : జిజ్ఞాస స్టూడెంట్ స్టడీ ప్రాజెక్ట్ రాష్ట్ర స్థాయి పోటీలకు దేవరకొండ ఎంకేఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుంచి ఐదు విభాగాల్లో ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా.రమావత్ రవి తెలిపారు. ఆర్థిక శాస్త్రం విభాగం నుండి లింగమయ్య పర్యవేక్షణలో, గణిత విభాగం నుంచి ఎస్‌కే ఆరీఫా పర్యవేక్షణలో, కామర్స్ విభాగం నుంచి డా.శారదాదేవి పర్యవేక్షణలో కెమిస్ట్రీ విభాగం నుంచి డా.పృథ్వీ పర్యవేక్షణలో వృక్షశాస్త్రం విభాగం నుంచి సీహెచ్ రామరాజు పర్యవేక్షణలో వివిధ అంశాలపై నిర్వహించిన పోటీల్లో పాల్గొన్నట్లు ఆయన తెలిపారు. ఈ ఐదు విభాగాల్లో పాల్గొన్న విద్యార్థులకు, పర్యవేక్షకులకు ఆదివారం ప్రిన్సిపాల్ సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిజ్ఞాస కో-ఆర్డినేటర్ శారదాదేవి పాల్గొన్నారు.

బస్టాండ్‌లో అన్నదానం


బస్టాండ్‌లో అన్నదానం చేస్తున్న వాసవి, వనిత క్లబ్ సభ్యులు

మిర్యాలగూడ టౌన్ : పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్‌లో సోమవారం వాసవి మాత అమృత హస్తం కార్యక్రమంలో భాగంగా అమవాస్య సందర్భంగా వాసవి, వనిత, కుసుమక్లబ్‌ల ఆధ్వర్యంలో ప్రయాణికులు, పాదాచారులకు మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అన్నదాన దాతలు వీరవెల్లి శ్రవంత్, స్రవంతి, వీరవెల్లి సూర్యకుమారీ-రమేష్‌బాబు దంపతులు, తల్లం అరవింద్, స్నేహా, తల్లం పుష్పావతి, అశోక్ దంపతులు వాసవి క్లబ్ డిస్ట్రిక్ ఇంచార్జీ పీఆర్ఓ సీల్వర్ రాయపూడి భవాని, రిజినల్ చైర్ పర్సన్ కోప్పు రావూరి రమాదేవి, డిస్ట్రిక్ కో ఆర్డినేటరు తిరునగరు పద్మావతి, వనిత క్లబ్, వనిత కుసుమ అధ్యక్షులు ఇందిరా, లక్ష్మి, అనిత, పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి గుత్తా పరామర్శ


నివాళులర్పిస్తున్న శాసనమండలి చైర్మన్ గుత్తా

పెద్దఅడిశర్లపల్లి : మండల కేంద్రానికి చెందిన పానుగంటి రామనాథం అనారోగ్యంతో మృతి చెందాడు. సోమవారం శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వారి వెంట టీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

పీడీఎస్ బియ్యం స్వాధీనం

మిర్యాలగూడ అర్బన్ : ఓ ఇంట్లో నిలువ చేసిన పీడీఎస్ బియ్యాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. టూ టౌన్ ఎస్ఐ కృష్ణయ్య తెలిపిన వివరాల ప్రకారం.. మిర్యాగూడ పట్టణం సీతరాంపురంలో ఉంటున్న ఎస్‌కె.రహీం తన ఇంట్లో 16 క్వింటాళ్ల బియ్యం నిలువ చేశాడు. విశ్వసనీయ సమాచారంతో దాడులు చేసి ఆ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. రహీంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

సమ్మె ఒప్పందాలు అమలు చేయాలని వినతి

నల్లగొండ టౌన్ : గత సంవత్సరం సమ్మె కాలంలో జరిగిన ఒప్పందాలను వెంటనే అమలు చేయాలని కోరుతూ సోమవారం అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ప్రతినిధులు స్త్రీ శిశు సంక్షేమాధికారికి వినతిపత్రం అందజేశారు. అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లకు నష్టం కలిగించే సర్క్యులర్ 1334 వెంటనే ఉపసంహరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో దండెంపల్లి సత్తయ్య, అద్దంకి నర్సింహ, ఎం.ప్రకృతాంబ, రాజేశ్వరి, స్వప్న, సరిత తదితరులు పాల్గొన్నారు.

దేవాలయ నిర్మాణానికి రూ.2లక్షల విరాళం


విరాళాన్ని అందజేస్తున్న పొన్నుస్వామి

పెద్దవూర : మండలంలోని తెప్పలమడుగు గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శివాలయానికి పొన్నూస్ రైతా సేవాకేంద్రం అధినేత పొన్నుస్వామి సోమవారం రూ.2లక్షల విరాళాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనంతరం పొన్ను స్వామికి గ్రామస్తులు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ పల్లెబోయిన శంకర్‌యాదవ్, వైస్ చైర్మన్ రామలింగం, కృష్ణయ్య, శంకర్, నాగయ్య, గంగరాజు, తరి మల్లయ్య, రాంబాబు, జానపాటి లక్ష్మణ్, కుంటిగొర్ల రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.